క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ రాఘవేంద్రనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీతారాంనగర్, ఇందిరానగర్, వడ్డెర కాలనీ, కొళ్లకుంట కాలనీ, లలిత పరమేశ్వరి నగర్, ఎఫ్‌సీఐ గోదాం, గాడిచర్లపల్లి ప్రాంతాలలో ఆదివారం ఉదయం 7.30 నుంచి 10.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

బండమైలారంలో..

ములుగు(గజ్వేల్): మండలంలోని బండమైలారం 33 కేవీ ఫీడర్ లైన్ నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు బండమైలారంతో పాటు పారిశ్రామిక, సీడ్‌పార్కు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

మూల్యాంకన రేట్లను పెంచాలి



మాట్లాడుతున్న చంద్రభాను

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదోతరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన రేట్లను రూ.10 నుంచి రూ.20కు పెంచాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం డీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటికీ రూ.10 మాత్రమే ఇస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.20 ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

శిలా నిశ్శబ్దం ప్రదర్శన



ఫొటోలను పరిశీలిస్తున్న హరికృష్ణ తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన శిలానిశ్శబ్దం పేరిట చిత్ర ప్రదర్శనలో తను తీసిన ఫొటోలు ప్రదర్శిస్తున్నట్లు జిల్లా కేంద్రానికి చెందిన చిత్రకారుడు సామలేటి మహేశ్ తెలిపారు. భాష సంస్కృతి శాఖ నేతృత్వంలో జనవరి 26, 25లలో ప్రముఖ చిత్రకారుడు ఏలూరి శేషాబ్రహ్మం ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 60 మంది కళాకారులతో కాకతీయ టెంపుల్ స్కెచ్ స్టడీ టూర్ చేపట్టారని, వరంగల్, పెద్దపల్లి జిల్లాలోని కాకతీయుల కాలంనాటి పలు చిత్రాలను తన కెమెరాలో బంధించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయా వాటిలో ఎంపిక చేసిన ఫొటోలతో ప్రదర్శనలో పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న కిష్టయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన అంబటి లావణ్య, ఎర్రోళ్ళ నవీన్‌కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరెడ్డి రాజు, నాయకులు నాగులు, స్వామి, నర్సింహులు, హర్షద్, గుట్టల్, యాదగిరి, బాలయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: ఆశ్రిత్ కుమార్



కెనాల్‌ను పరిశీలిస్తున్న ఆశ్రిత్ కుమార్

సిద్దిపేటజోన్: కోమటి చెరువుపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక కోమటి చెరువును కెనాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అక్కడి సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. కోమటి చెరువుపై మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట మెప్మా అధికారి హన్మంతరెడ్డి ఉన్నారు.

కాలనీలకు కొత్తరూపు

సీసీ రోడ్ల నిర్మాణాలు కాలనీల రూపును మారుస్తున్నాయి. మండలంలో 83 రోడ్లకు నిధులు కేటాయించగా ఇప్పటికే 70 రోడ్లు పూర్తయ్యాయి. దీంతో ఇప్పటి వరకు మట్టి రోడ్లతో పాట్లు పడిన స్థానికుల్లో ఆనందం వ్యక్తం మవుతోంది.

- చకచకా సీసీ రోడ్ల నిర్మాణ పనులు
- రూ.6.75 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కోహెడలో పూర్తయిన సీసీ రోడ్డు

కోహెడ(హుస్నాబాద్): కోహెడలోని పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో రూ.6.75 కోట్లు నిధులు మంజూరయ్యాయి. దీంతో ఇప్పటి వరకు మట్టిరోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయా కాలనీలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జోరుగా పనులు

మండంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.4.05 కోట్లు, కేంద్ర మంత్రి బండి సంజయ్ రూ.270 కోట్లు మంజూరు చేయించారు. దీంతో గ్రామాలలో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కోహెడకు రూ.35లక్షలు, తీగలకుంటపల్లికి రూ.30లక్షలు, ధర్మసాగర్‌పల్లి, వెంకటేశ్వర్లపల్లి, చెంచల్‌చర్వుపల్లి, శ్రీరాములపల్లి, కురెల్లా, వరికోలు, రాంచంద్రాపూర్, వింజపల్లి, తంగళ్లపల్లి, శనిగరం, బస్వాపూర్, పెద్ద సముద్రాల, గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున నిధులు కేటాయించారు. ఎర్రకుంటపల్లి, నారాయణపూర్, గోట్లమిట్ల, నకెరకోమ్ముల, పరివేద, విజయనగర్ కాలనీ, పోరెడ్డిపల్లి, ఆరెపల్లి, నాగసముద్రాల, బత్తులవానిపల్లి, మైసంపల్లి, కాచాపూర్, గుండారెడ్డిపల్లి గ్రామాలకు రూ.5లక్షలు కేటాయించారు.

సీసీ రోడ్ల నిర్మాణంతో ఆనందం



మట్టి రోడ్డుతో ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్య తీరింది. దీనికి చాలా సంతోషంగా ఉంది. నిధులు కేటాయించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటునాం.

– మురళి, రంగతోటకాలనీ, కోహెడ

70 రోడ్లు పూర్తయ్యాయి

సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొన సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా 83 రోడ్లకు నిధులు కేటాయించాం. అందులో ఇప్పటి వరకు 70 సీసీ రోడ్లు పూర్తయ్యాయి. ఇంకా 13 రోడ్ల పనులు జరుగుతున్నాయి. ఇంకో వారంలో అవికూడా పూర్తికానున్నాయి.

– సాయి పవన్, ఏఈ పీఆర్

కడుపు నిండా అన్నం.. కంటి నిండా నిద్ర

డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

కొండపాక(గజ్వేల్): పేదలు కడుపు నిండా అన్నం.. కంటి నిండా సక్రమంగా నిద్రపోయేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం పొందిన ఓ లబ్ధిదారుడి ఇంట్లో శనివారం భోజనం చేశారు. సన్నబియ్యం పథకం ఎలా ఉందంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కూడా సన్నబియ్యం పంపిణీ దోహదపడుతుందన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ భూంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కనకయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న నర్సారెడ్డి తదితరులు

రాజ్యాంగ విచ్ఛిన్నానికి మోదీ కుట్ర



దుబ్బాకటౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

కొండపాక(గజ్వేల్): రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రధాని మోదీ కుట్రలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర ద్వారా బీజేపీ కుట్రలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. అనంతరం గ్రామ చావిడి వద్ద రాజ్యాంగానికి భంగం రాకుండా కృషిచేద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లింగారావు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, వెంకట్‌గౌడ్, సురేందర్‌రావు, కనకరాములు, రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కుట్రను తిప్పి కొట్టాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రిజర్వేషన్లను ఎత్తి వేసేందుకు జరుగుతున్న కుట్రను తిప్పి కొట్టాలని డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్‌లో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి కరుణాకర్, మహేందర్‌రెడ్డి, మహేశ్, రమేశ్, ఆయూబ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్రలు సహించం

దుబ్బాకటౌన్: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి దేశాన్ని పెట్టుబడిదారుల చేతిలో పెట్టాలని కుట్రలు చేస్తోందని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ నడుంబిగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాయపోల్ మండలం ఆరేపల్లి, ముంగిస్‌పల్లి, రాంసాగర్, కొత్తపల్లి గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్, రాములు, కనకయ్య, శశికాంత్, లాలు, స్వామి, కిష్టారెడ్డి, భూపతిరావు, మల్లేశం తదితరులున్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

తొగుట(దుబ్బాక): బీజేపీ రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తీసుకురావడానికి కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి, వరదరాజుపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రజలు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఎల్లం, పోచయ్య, నరేందర్‌రెడ్డి, రవీందర్, నిరంజన్, నరేశ్‌సింగ్, అనిల్, దినేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

విలువలు పాటించడం లేదు..

చేర్యాల(సిద్దిపేట): బీజేపీ నేతలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మంజ మల్లేశం, మండల అధ్యక్షుడు కొమ్మురవి అన్నారు. గుర్జకుంట, పాత దొమ్మాట గ్రామాలలో కార్యకర్తలతో కలసి నిర్వహించిన పాదయాత్రలో వారు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

గజ్వేల్‌రూరల్: శుభకార్యానికి హాజరైన ఓ వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన ఆర్ అండ్‌ఆర్ కాలనీ(ఎర్రవల్లి)లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎర్రవల్లికి చెందిన సుంచు లింగం రెండో కూతురు రేఖ తన భర్తతో కలిసి శుక్రవారం గజ్వేల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శుభకార్యక్రమానికి వచ్చింది. ఈ క్రమంలో ఆరోజు సాయంత్రం ఆమె కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల, తెలిసిన చోట వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తండ్రి లింగం ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నీటి సమస్యకు చర్యలు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. సంగుపల్లిలో మినీ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా అమర్చిన మోటారును శనివారం ఆయన పరిశీలించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

దళారులను నమ్మొద్దు

పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి

తొగుట(దుబ్బాక): ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి నష్టపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని వరదరాజుపల్లి, గోవర్ధనగిరి, కాన్గల్, లింగంపేట, రాంపూర్, చందాపూర్, వెంకట్రావుపేట, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, దళారులకు విక్రయించవద్దని కోరారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతుధర అందిస్తోందని చెప్పారు. క్వింటాలుకు రూ.2,320, సన్నవడ్లకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తోందని తెలిపారు. అధికారులు కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీధర్, ఎల్లయ్య, ఆర్‌ఐ అశోక్, ఏఓ మోహన్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈఓ గంగారెడ్డి, ఏఈఓలు దేవేందర్, సాయికుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమురయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సిద్దిపేటఅర్బన్: పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఐసీడీఎస్ అంగన్‌వాడీ అర్బన్ సెక్టార్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. మండలంలోని పొన్నాల మధిర గ్రామం భట్టిరామన్నపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టిక ఆహారం చాలా అవసరమన్నారు. ఏఎన్ఎం లలిత, అంగన్వాడీ టీచర్ లత, హెల్పర్ పుష్ప పాల్గొన్నారు.

చింతమడక గ్రామంలో..

సిద్దిపేటరూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ వసంత అన్నారు. చింతమడక గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఎంపీఓ విష్ణు, సురేశ్ పాల్గొన్నారు.



సిద్దిపేటఅర్బన్: సీమంతాలు నిర్వహిస్తున్న సునీత

ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

సిద్దిపేటరూరల్: ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా తమ పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు కావడంలేదని బాధితులు బాధితులు బాలవ్వ, శాంతవ్వ, నర్సయ్య, బాల్‌లక్ష్మి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మాటిండ్ల గ్రామాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి పథకాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన గ్రామసభలో అర్హుల జాబితాను ఎంపిక చేసి తీర్మానం చేసి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దీంతో పలువురి పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో శనివారం వారంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో 18 మందిని ఎంపిక చేయగా కేవలం నలుగురే ఎంపికయ్యారని, మిగతా 14 మందికి మంజూరు పత్రాలు రాలేదన్నారు. తమ పేర్లను నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

వ్రత శోభితం.. భక్తజన పరవశం

వర్గల్(గజ్వేల్): నాచగిరి శ్రీలక్ష్మీనృసింహుడి క్షేత్రం శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలతో అలరారింది. ఉమ్మడి మెదక్‌జిల్లా, హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. హరిద్రలో పుణ్య స్నానాలాచరించిన దంపతులు సామూహిక వ్రతాలు ఆచరించారు. 34 వ్రతాలు జరిగినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. హనుమాన్ జయంత్యోత్సవంలో భాగంగా నాచగిరి శ్రీరామాంజనేయ ఆలయంలో విశేష పూజలు జరిగాయి.



వ్రతమాచరిస్తున్న దంపతులు

వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు ఎందుకు?



సిద్దిపేటఅర్బన్: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వక్ఫ్‌బోర్డులో ముస్లిమేతరులకు స్థానం ఎందుకు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మతాల మధ్య చిచ్చుపెట్టి కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్ లిబర్టీ వద్ద నిరసన కార్యక్రమానికి ముస్లింలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ముస్లింలపై కుట్రపూరితంగా ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే ఈ చట్ట సవరణ చేశారని, ఆ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మధు, గయాజొద్దీన్, సలీం, ఫయాజ్, అనిల్, ఫయాజొద్దీన్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

గజ్వేల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ నాయకులు గజ్వేల్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ ఈ సవరణ ద్వారా వక్ఫ్‌బోర్డు భూములన్నీ కేంద్రం ఆధీనంలోకి వెళ్ళిపోయే అవకాశముందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో నిరుద్యోగులను మోసం చేసిందని, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై భారం మోపిందని మండిపడ్డారు. కార్యక్రమంలో దయానందరెడ్డి, కృష్ణ, రాజేశం, శ్రీను, రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణను విరమించుకోవాలి

సిద్దిపేటఅర్బన్: రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తెస్తున్న వక్ఫ్‌బోర్డు సవరణను విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ చౌరస్తా వద్ద వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా సవరణ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. మైనార్టీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్‌బోర్డుపై ప్రభుత్వ నియంత్రణ తగదన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శంకర్, మల్లేశం, హరీఫ్, జనార్దన్, చంద్రం, నరేశ్, సంపత్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

1,500 మూగ జీవాలకు టీకాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్ పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం రామంచలో పశువైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 1,500 జీవాలకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పరశురామ్ మాట్లాడుతూ పశువులు, జీవాలకు వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నకోడూరు(సిద్దిపేట): టీకాలు వేస్తున్న విద్యార్థులు

మండపల్లిలో..

సిద్దిపేటఅర్బన్: వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మందపల్లిలో శనివారం ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకా వేశారు. ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజలింగం, తిరుపతి, రాజవెంకట్‌రెడ్డి, కృష్ణ, వంశీ, బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

శకటోత్సవం.. ఘనం

బెజ్జంకి(సిద్దిపేట): లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఘనంగా శకటోత్సవం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి వందలాదిగా ఎడ్లబండ్లు, ద్విచక్ర వాహనాలపై భక్తులు తరలివచ్చారు. బండ్లను గుట్ట చుట్టూ తిప్పి స్వామిని దర్శించుకొన్నారు. సీఐ శ్రీను పర్యవేక్షణలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, ఈఓ పీవీ శర్మ తదితరులు పాల్గొన్నారు.



శకటోత్సవంలో పాల్గొన్న భక్తులు

జై శ్రీరాం.. జై హనుమాన్



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలో హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీ



హుస్నాబాద్: హనుమాన్ దేవాలయంలో భక్తుల సందడి



కొండపాక(గజ్వేల్):కుకునూరుపల్లిలో ర్యాలీ..

హనుమాన్ జయంత్యోత్సవం సందర్భంగా శనివారం జిల్లావ్యాప్తంగా శోభాయాత్ర నిర్వహించారు. కాషాయ జెండాల రెపరెపల మధ్య భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వివిధ చోట్ల ఉత్సాహంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



వర్గల్(గజ్వేల్): వర్గల్‌లో..



గజ్వేల్‌రూరల్: శోభాయాత్రలో పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ప్రతాప్‌రెడ్డి, రాజమౌళి తదితరులు